
# విద్యార్థినుల సమస్యలపై అధికారుల తక్షణ స్పందన

### కొత్తగూడ గురుకుల ప్రిన్సిపాల్ కల్పన సస్పెండ్





Proceedings of the Secretary, Telangana Tribal Welfare Residential Educational Institutions Society (TGTWREIS), Hyderabad.
Present: Smt.K.Seetha Lakshmi, I.A.S.,

Procg.Rc.No.E2/1143/2026, Dated:17-07-2026.

Sub:- TGTWREI Society, Hyderabad - Adverse news published in the newspapers on 17-07-2026 regarding Students of TGTWURJC (G), Kothaguda, Mahabubabad dist. conducted Dharna on 16.07.2026 at 7:50 AM infront of institution gate - Smt. T.Kalpana, Principal (FAC), TGTWURJC (G), Kothaguda, Mahabubabad district committed grave irregularities in the legitimate duties suspension from Service - Orders - Issued.

Read:- Adverse News Articles published in News Papers on 17.07.2026.

*****

ORDER:

In the reference 1st read above, the students of TGTWURJC (G), Kothaguda, Mahabubabad dist. have staged a Dharna infront of institution gate on 16.07.2026 from 7:50Am to 10:00Am demanding immediate repairs to the existing toilets.

After careful examination of the issue of conducting dharna by the students and the following lapses and negligence noticed against the Principal (FAC) TGTWURJC (G), Kothaguda, Mahabubabad dist. towards improper maintenance of institution.

1. That the Principal (FAC) TGTWURJC (G), Kothaguda, Mahabubabad dist. has failed to take immediate necessary steps to get repair the toilets of the institution in which the students severely suffering from usage of toilets and proper water supply.
2. That the Principal (FAC) TGTWURJC (G), Kothaguda, Mahabubabad dist. has not follow up the burning problem of repairs of toilets, whereas the authority had released an amount of Rs.7,00,000/- (Rupees Seven Lakhs only) towards repair of toilets in the month of April-2026. It shows the negligence in legitimate duties and utilization of said funds.

**తొలి సమయం కొత్తగూడ 18 జూలై 2026**

కొత్తగూడ మండలం గాంధీనగర్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెలుగులోకి వచ్చిన ఘటనకు అధికారులు వెంటనే స్పందించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాఠశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) కల్పనను సస్పెండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంఘం కార్యదర్శి సీతాలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.పాఠశాలలో తాగునీటి కొరత, మరుగుదొడ్ల సమస్యలు, కనీస మౌలిక వసతుల లేమితో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గురుకుల పాఠశాల గేటు ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలు, వార్తా మాధ్యమాల్లో వైరల్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, ప్రాథమిక విచారణ అనంతరం ప్రిన్సిపాల్ కల్పనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# వరుణుడి కరుణతో చిగురించిన ఆశలు

**నెల రోజుల నిరీక్షణకు వర్షం రూపంలో ప్రకృతి వరం...**

**అన్నదాత ముఖంలో చిరునవ్వు**

**వర్షాల కోసం గ్రామాల్లో ప్రత్యేక పూజలు..**

**కప్పతల్లి పండుగలు..**

**రైతుల ప్రార్ధనలకు ఫలించిన వరుణ కరుణ**



కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాలు:మండుతున్న ఎండలు, భరించలేని ఉక్కపోతతో అల్లాడిపోయిన ప్రజలకు శుక్రవారం కురిసిన వర్షం చల్లని ఉపశమనాన్ని అందించింది. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినా ఆశించిన వర్షాలు లేక తీవ్ర ఆందోళనలో ఉన్న రైతాంగానికి ఈ వర్షం కొత్త ఆశలను చిగురింపజేసింది. ఎన్నో రోజులుగా ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తూ వరుణదేవా... కరుణించు అంటూ వేడుకున్న అన్నదాతల నిరీక్షణకు ప్రకృతి స్పందించినట్లైంది.సాధారణంగా మృగశిర, ఆరుద్ర కార్తెల నాటికి వరుసగా వర్షాలు కురిసి వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. వరి నారుమడులు, దుక్కులు, విత్తనాల చల్లడం, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగుతో గ్రామాలు సందడిగా మారుతాయి. కానీ ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. కార్తెలు ముగిసినా వర్షాలు



లేకపోవడంతో ఖరీఫ్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పొలాలు దున్నేందుకు సిద్ధంగా ఉన్నా, విత్తనాలు చేతిలో ఉన్నా, వాన కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో సుమారు 90 శాతం వ్యవసాయం పూర్తిగా వర్షాధారంగానే సాగుతుంది. చెరువులు, వాగులు, వర్షపు నీటిపైనే ఆధారపడే ఈ ప్రాంత రైతులు వర్షాభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోర్లు ఉన్న కొద్దిమంది రైతులు మాత్రమే పరిమిత స్థాయిలో సాగు పనులు చేపట్టగా, అత్యధిక మంది రైతులు ఇప్పటికీ పొలాల్లోకి దిగలేకపోయారు.పంటల కాలం వస్తుందని ముందుగానే అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు వాటిని ఇళ్లలోనే నిల్వ ఉంచుకున్నారు. వర్షాలు లేక సాగు ప్రారంభం కాకపోవడంతో ఒకవైపు అప్పుల భారం, మరోవైపు కాలం మించిపోతుందనే భయం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.వర్షాల కోసం ప్రత్యేక పూజలు... కప్పతల్లి పండుగలతో వరుణుడిని వేడుకున్న గ్రామాలువర్షాలు కురవాలని రైతులు గ్రామాల్లో వినూత్నంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణదేవుడి అనుగ్రహం కోసం మహిళలు, రైతులు కలిసి సంప్రదాయబద్ధంగా కప్పతల్లి పండుగ నిర్వహించి గ్రామమంతా ఊరేగింపులు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, సామూహిక ప్రార్థనలు నిర్వహిస్తూ సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలి అని దేవుడిని వేడుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రకృతి కరుణ కోసం ప్రార్థించడం గ్రామీణ ప్రాంతాల్లో కనిపించిన ప్రత్యేక దృశ్యంగా నిలిచింది.ఈ నేపథ్యంలో శుక్రవారం కురిసిన వర్షం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇదే తరహాలో మరో రెండు మూడు మంచి వర్షాలు కురిస్తే ఆలస్యమైనా సాగు పనులు ప్రారంభించి పంటలు వేసుకునే అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సహకరిస్తే ఆలస్యంగా వేసిన పంటలకూ మంచి దిగుబడులు వచ్చే అవకాశముందని వ్యవసాయ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇలాంటి పరిస్థితి మా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. గతంలో అతివృష్టి, అనావృష్టి వచ్చినా ఎంతో కొంత సాగు చేసుకునేవాళ్లం. కానీ ఈసారి వర్షాలు లేక ఇప్పటికీ పొలాల్లో పనులు ప్రారంభం కాకపోవడం ఇదే



తొలిసారి అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతు పొలంలోకి దిగితేనే కూలీలకు ఉపాధి, వ్యాపారులకు వ్యాపారం, గ్రామీణ జీవనానికి చైతన్యం వస్తుంది. అందుకే వరుణుడి కరుణ కోసం రైతాంగం ఆశగా ఎదురుచూస్తోంది. శుక్రవారం కురిసిన ఈ వర్షం కేవలం నేలను తడిపిన వర్షం మాత్రమే కాదు... నిరాశలో ఉన్న అన్నదాత హృదయంలో ఆశల విత్తనాలు నాటిన వర్షంగా నిలిచింది.ఇకపై కూడా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ఖరీఫ్ సీజన్ విజయవంతం కావాలని, రైతు కష్టం ఫలించి పచ్చని పంటలతో పొలాలు కళకళలాడాలని రైతులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ స్నేహ శబరిష్



**తొలి సమయం, మహబూబాబాద్, జూలై 18 :**

శనివారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు, ప్రత్యేక అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సవరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్వోలు, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని తెలిపారు, భారత్ ఎన్నికల సంఘం సూచనలతో దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వారి యొక్క ఓటు హక్కు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు, ఇప్పటికే జిల్లాలో అర్బన్ ఏరియాలలో జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే కొనసాగుతుందని, ఇందులో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్, మెప్మా, తదితర విభాగాల నుండి సిబ్బందిని తీసుకొని వేగంగా ఫామ్స్ ను డిజిటలైజేషన్, కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, వెనుకబడిన పోలింగ్ బూతులను గుర్తించి విస్తృత ప్రచారం కల్పించాలని, ఏదైనా సమస్యలు ఉంటే హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా ఓటరులు తమ వివరాలను సందేహాలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ రాజేశ్వరి, జిల్లాస్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్న

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం కీలకం

### రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ హరి చందన దాసరి



**తొలి సమయం ,హనుమకొండ, జులై 18:**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ఎన్నికల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, శక్తి () శాఖ కార్యదర్శి హరి చందన దాసరి పేర్కొన్నారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జితో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో సవరణ డిజిటలైజేషన్ కార్యక్రమంలో జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పకడ్బందీగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, తరచూ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక హెల్ప్ డెస్కు ఏర్పాటుచేసి ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని, బిఎల్వోలు , సూపర్వైజర్స్, అధికారులలు స్వయం సహాయక, మహిళా బృందాలు, జిల్లా సమైక్య, మండల సమైక్య , పాఠశాల, కాలేజ్ స్థాయిలలో స్వీప్ ఆక్టివిటీస్ సోషల్ మీడియా, ద్వారా విస్తృత ప్రచారం పత్రిక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, సూచించిన సమయంలోగా కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అభిప్రాయాలు, సూచనలు, సందేహాలను తెలుసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వాటిపై సమగ్ర వివరణ ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.హరి చందన దాసరి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజల్లో అపోహలు తొలగిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలను విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు నిరంతరం శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని పేర్కొన్నారు. అలాగే అపార్ట్‌మెంట్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్‌డబ్ల్యూఏలు), గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరు ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పురోగతిని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, వాటిని తిరిగి సేకరించి సకాలంలో డిజిటలైజేషన్ పూర్తి చేసేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రతి అర్హుడైన ఓటరు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 55.60 శాతం ఎస్ఐఆర్ ఫారాల డిజిటలైజేషన్ మాత్రమే పూర్తైందని తెలిపారు. పురోగతి వేగవంతం కావాలంటే ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, వాటిని తిరిగి సేకరించి సకాలంలో డిజిటలైజేషన్ పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కుడా ఛైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, గ్రేటర్ పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, వాటిని సేకరించి వెంటనే డిజిటలైజేషన్ చేసేలా చర్యలు తీసుకుంటే నిర్దేశించిన లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో బీఎల్ఏల ద్వారా ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిపై వివరణలు పొందారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, రాజేశ్వరి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ ధరలో బంగారం పేరుతో రూ.85.70 లక్షల మోసం..

### - ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్



**తొలి సమయం, కామేపల్లి; జులై, 18:**

తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తామని నమ్మబలికి రూ.85.70 లక్షలు వసూలు చేసి పరారైన ఇద్దరు అంతర్రాష్ట్ర మోసగాళ్లను ఖమ్మం కమిషనరేట్ సింగరేణి సర్కిల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సాగర్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో కామేపల్లి మండలానికి చెందిన బానోత్ సాయికుమార్ (20), బెంగళూరుకు చెందిన నారాయణప్ప గురప్ప అలియాస్ బోగా లక్ష్మీనారాయణ (63)లను అదుపులోకి తీసుకున్నారు.నిందితులు ఆధ్యాత్మిక వ్యక్తిగా పరిచయం పెంచుకుని ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన అనంతరం తక్కువ ధరలో బంగారం ఇప్పిస్తామని చెప్పి కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన 18 మంది నుంచి మొత్తం రూ.85.70 లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సేకరించిన నగదును ధార్మిక కార్యక్రమాలు, యాత్రలు, అప్పులు తీర్చడం, విలాసవంతమైన జీవనం తదితర అవసరాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుల వద్ద నుంచి మారుతి ఈకో కారు, రెండు మొబైల్ ఫోన్లు, బోగా లక్ష్మీనారాయణ పేరుతో ఉన్న నకిలీ ఆధార్ కార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఉద్యోగాలు, భూములు, బంగారం పేరుతో అనేక మందిని మోసం చేసిన చరిత్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.ప్రజలు తక్కువ ధరలో బంగారం, భూములు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులను నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, అనుమానాస్పద ఆఫర్లపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఖమ్మం పోలీసులు సూచించారు.

# గిరిజన విద్యార్థినులకు సాధారణ నీరు... అధికారులకు సీల్ వాటర్?

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్

**తొలి సమయం కొత్తగూడ 18 జూలై 2026**

కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహంలో చోటుచేసుకున్న ఓ ఘటనపై వివాదం నెలకొంది. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఎంపీడీఓ, ఎంపీవో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ తదితర అధికారులు విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.అయితే, ఈ సందర్భంగా అధికారుల ముందు సీల్ చేసిన తాగునీటి బాటిళ్లు ఏర్పాటు చేయగా, విద్యార్థినులు మాత్రం సాధారణ తాగునీటిని వినియోగిస్తున్నట్లు కనిపించిన దృశ్యాలు చర్చనీయాంశంగా మారాయి.ఈ ఘటనపై తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులంటే చిన్నచూపా? అధికారులకు ఒక న్యాయం... విద్యార్థినులకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. విద్యార్థినులు ప్రతిరోజూ తాగే నీరే సురక్షితమైతే, తనిఖీకి వచ్చిన అధికారులు కూడా అదే నీటిని వినియోగించాల్సిందని ఆయన



అన్నారు. గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులే ఇలాంటి పరిస్థితులకు కారణమయ్యేలా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పూనెం సందీప్ డిమాండ్ చేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భుక్యా రవి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు, జులై 18:**

ఇటీవల మరణించిన ప్రముఖ న్యాయవాది, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భుక్యా రవి నాయక్ కుటుంబ సభ్యులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మండల రాంమహేష్, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రత్యేక నమోదు ముమ్మరం



**తొలి సమయం శ్రీరంగాపూర్ జూలై 18**

ఎస్ ఐ ఆర్. ప్రత్యేక నమోదు. ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ.క్షేత్రస్థాయిలో ముందంజగౌరవ వనపర్తి ఎమ్మెల్యే.శ్రీ తూడి.మేఘారెడ్డి. ఆదేశాల.మేరకు , ఎస్ ఐ ఆర్. ప్రత్యేక నమోదు.ప్రక్రియ లో.మార్గదర్శకత్వంలోశ్రీరగాపూర్ మండల్.కంబలపూర్ గ్రామం. తాటిపాముల.గ్రామంలో ప్రత్యేక.నమోదు ప్రక్రియను పరిశీలనచేసిన బి ఎల్ ఎ. రంజిత్ తో జిల్లా సెక్రెటరీ రెడ్డి చర్ల శ్రీహరి మరియుశ్రీరంగాపూర్ మండల్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. విష్ణు,ముదిరాజ్. వర్కింగ్ ప్రెసిడెంట్ శరమోని రామచంద్రయ్య బహుజన రమేష్. మాజీ వార్డ్ నెంబర్.ఆంజనేయులు కబలపురం.కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రామారాజు.వెంకటయ్య శుక్ర నాయక్. ప్రజలు పట్ల ప్రతి ఒక్కరు నమోదు ప్రక్రియను.పరిశీలన చేస్తు.ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలంగా నిలవాలి. ప్రత్యేక నమోదు ప్రక్రియను విజయవంతం చేయడం మనందరి బాధ్యత.

# కుల ఐక్యతతోనే సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదల

**ప్రతి నెల రెండుసార్లు పద్మశాలి కుల సంఘాల మీటింగులు ఏర్పాటు చేయాలి**

**మండల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు**





**తొలి సమయం, దంతాలపల్లి, జులై 18;**

దంతాలపల్లి మండలకేంద్రంలో శనివారం పద్మశాలి సంఘం సభ్యుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీల ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ చిలకమారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ సామల నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో మండల కమిటీల సమావేశాలను నిర్వహించాలని, అదేవిధంగా మండల పద్మశాలి సంఘాల అధ్యక్షుల నియామకాల కోసం కుల సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కుల సంఘాల సమస్యలను తెలుసుకుని, ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. సమాజంలో మనం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే ఐక్యత అవసరమని పిలుపునిచ్చారు. మండలాల్లో, గ్రామాల్లో ప్రతి నెల రెండుసార్లు కుల సంఘాల సమావేశాలు నిర్వహిస్తే ఐక్యత పెరిగి, మన హక్కుల సాధన సులభతరమవుతుందని అన్నారు. మండలాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అంకం సోమేశ్వర్, శ్రీరాములు, అంకం సతీష్, పొన్నం వెంకటేశ్వర్లు, నాగుల ఉమేష్, కూరపాటి పద్మయ్య, పెండం రమేష్, రావిరాల మోహన్, దిగజెర్ల సోమయ్య, చిలుకమారి సోమయ్య, మాటేటి మల్లేష్, వీరబట్టిని ప్రసాద్, మాటేటి లక్ష్మణ్, జెల్ల శ్రీనివాస్, జెల్ల నరేందర్, మార్గం శ్రీనివాస్, రుద్ర నరేందర్, వెలగం సురేష్, అంకం రాజేష్, పొన్నం శ్రీను, పొన్నం మల్లేష్, పొన్నం తిరుపతి, శ్రీరాం గణేష్, దాసరి ప్రవీణ్, నారాయణ వీరస్వామి, కటకం శ్రీను, కటకం సతీష్, ఏళ్ల వీరస్వామి, వెన్నం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**తొలి సమయం, వనపర్తి, జూలై 18 :**

చెన్నారం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త స్వామి గారికి నివాళులు చెన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త స్వామి గారు మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఏదుల మండల కేంద్రంలో అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులను పరామర్శ అనంతరం ఏదుల మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు వెంకటస్వామి గారు, బుచ్చిరెడ్డి గారు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకుని వారి నివాసాలకు మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతపురం గ్రామంలో కాటమోని శ్రీనివాస్ గారి కుటుంబాన్ని పరమార్చెను అనంతపురం గ్రామానికి చెందిన కాటమోని శ్రీనివాస్ గారు మరణించిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గాంధీనగర్‌లో పార్టీ కార్యకర్త నరేష్ గారిని కలిసిన మాజీ మంత్రివర్యులు అనంతరం గాంధీనగర్‌లో పార్టీ కార్యకర్త నరేష్ గారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, చిర్కపల్లి మాజీ ఉపసర్పంచ్ శేషయ్య , సర్పంచ్ సుల్తాన్,వార్డు సభ్యులు ఆకుల రాములు, అబ్దుల్ మహమ్మద్, హన్మంత్, ఆంజనేయులు, పవన్, వెంకట్ నాయుడు, రాములు, నిరంజన్, పబ్బతి కృష్ణయ్ సత్తార్, బత్తుల మల్లయ్య, దొడ్ల రాములు, రమేష్ యాదవ్, మహ్మద్, శేషయ్య, సుల్తాన్, హనుమంతు,ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, స్వామి, కరీం, శేషిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మధు ,మద్దిలేటి, భీంపా రాజు, వెంకటరమణ, సాకలి నిరంజన్, వడ్ల రవి, సుధాకర్, మండల నాయకులు దొడ్ల రాములు, హనుమంతు, అనంతపురం సర్పంచ్ సుల్తాన్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబగుంపు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**తొలి సమయం, ఇల్లందు;జులై,:**

ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని జగదాంబగుంపు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా సుకనయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషకాహారంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్ కుంజా రాజేశ్వరి, తల్లిదండ్రులు,



గ్రామస్థులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా అధ్యక్షుడు సుగురు రాముకు ఘన సన్మానం



**తొలి సమయం, వనపర్తి, జులై 18 :**

ఇటీవల వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సుగురు రాములును బుధవారం ఆయన స్వగృహంలో వనపర్తి మండలం చిట్యాల గ్రామ శాలివాహ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా అభివృద్ధి, ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుద్ధారం నర్సింహ, బొడ్డపల్లి వెంకటేష్, గుమ్మడం నర్సింహ, చిట్యాల రాము, సుగురు వెంకటేష్, బాలకృష్ణ,అశోక్, రమేష్, రాజు, నరేందర్, అభి, రాజేష్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ఘటనపై జనసేన ఆగ్రహం

**- సమగ్ర విచారణకు**

**గడల శ్రీనివాసరావు డిమాండ్**

**తొలి సమయం, కొత్తగూడెం, జూలై 18 :**

భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసీ మహిళలతో అటవీశాఖ అధికారులు దురుసుగా ప్రవర్తించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై జనసేన పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఆదివాసీ మహిళల గౌరవం, భద్రత, రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జనసేన రాష్ట్ర నాయకులు డా. గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళల పట్ల అమర్యాదకర ప్రవర్తన, అధికార దుర్వినియోగం ఏరూపంలోనూఆమోదయోగ్యంకాదనిస్పష్టం చేశారు.

**నిష్పక్షపాత విచారణ జరపాలి**

అశ్వాపురం ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాత, పారదర్శక విచారణ చేపట్టాలని జనసేన డిమాండ్ చేసింది. విచారణలో అధికారుల తప్పిదం తేలితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థే భయాందోళనలకు కారణం



కాకూడదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించింది.

**ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కట్టుబాటు**

ఆదివాసీ మహిళల గౌరవాన్ని కాపాడటం అంటే సమాజ గౌరవాన్ని కాపాడటమేనని డా. గడల శ్రీనివాసరావు అన్నారు. మహిళల భద్రత, ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ విషయంలో జనసేన పార్టీ ఎప్పుడూ రాజీపడదని తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ ఈ అంశంపై తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది.

## హనుమంతులపాడులో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల చెట్ల తొలగింపు



**తొలి సమయం, ఇల్లందు,, జులై 18:**

సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని, హనుమంతులపాడు గ్రామంలో సర్పంచ్ కుంజ సుకనయ్య ఆదేశాల మేరకు ,ఏడో వార్డు సభ్యుడు ఇర్ఫ శంకర్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల చెట్లను తొలగించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల చెట్లు, పొదలు దోమలు మరియు ఇతర క్రిమికీటకాలకు ఆశ్రయంగా మారి ప్రజలకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో ఈ చర్య చేపట్టారు. అలాగే రహదారిపై ప్రయాణించే వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చెట్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వార్డు సభ్యుడు ఇర్ఫా శంకర్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామంలో ఇలాం టి పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని కోరారు.

## మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌కు జన్మ శతాబ్ది అవార్డు



**తొలి సమయం, ఇల్లందు;జూలై, 18:**



అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గాయత్రీ పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త డా. సతీష్ ఖండేల్వాల్, సంస్కారవంతమైన విద్యను అందిస్తున్నందుకు పాఠశాల కరస్పాండెంట్ సర్వేశ్వరరావుకు జన్మ శతాబ్ది అవార్డును ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు చదువుతో పాటు సద్బుద్ధి, దేశభక్తి, నిజాయితీ వంటి విలువలను అలవరచుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గాయత్రీ పరివార్ కార్యకర్తలు పాల్గొన్నారు.